ఎల్లారెడ్డిలోని బీసీ కాలనీలో ఇండ్లలోకి చేరిన వర్షపు నీరు

రామలింగం బావి సమీపంలో చెట్టును తొలగిస్తున్న అగ్నిమాపక సిబ్బంది

బీర్కూర్‌లో రోడ్డుపై ప్రవహిస్తున్న వర్షపు నీరు

బొమ్మన్‌దేవ్‌పల్లిలో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న సీఈ శ్రీనివాస్

కామారెడ్డి పరిధిలోని టోక్రియాల్ వద్ద రోడ్డుపై నిలిచిన వాహనాలు

తాడ్కోల్‌లో సూచనలు ఇస్తున్న ఎంపీడీవో బషీరుద్దీన్

గురు రాఘవేంద్ర కాలనీలో..

దాల్‌మల్ కుంట చెరువుకు పడిన బుంగ

రామారెడ్డిలో ఇంట్లోకి చేరాన వర్షపు నీరు

దంచికొట్టిన వాన..

- ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షం
- అలుగులు పారుతున్న చెరువులు, కుంటలు
- ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు
- పలు గ్రామాలకు నిలిచిన రాకపోకలు

నమస్తే తెలంగాణ యంత్రాంగం, సెప్టెంబర్ 1 : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో రెండు రోజులుగా జిల్లా వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. దీంతో వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి. చెక్‌డ్యాంలు జలకళను సంతరించుకున్నాయి. చెరువులు, కుంటలు నిండి అలుగు పారుతున్నాయి. లోతట్టు ప్రాంతాలు, రోడ్లు జలమయమయ్యాయి. కాలనీలు, పంట పొలాల్లో వర్షం నీరు నిలిచింది. జిల్లాలో చాలా చోట్ల రహదారుల పైనుంచి వరద పారడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. పలు చోట్ల రోడ్లు కోతకు గురయ్యాయి. ఇండ్లు కూలిపోవడంతో నిరాశ్రయులైన వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రెవెన్యూ, పోలీసు అధికారులు సూచించారు. వరద ఉధృతి అధికంగా ఉన్న చోట పోలీసులు కాపాల కాస్తున్నారు. లింగంపేట మండలం నాగారం గ్రామ శివారులోని పెద్ద వాగును కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ ఆదివారం సందర్శించారు. వరద ఉధృతి తగ్గే వరకు రాకపోకలు నిలువరించాలని సూచించారు.

గాంధారి మండలం ముదెల్లి వాగు వంతెన పైనుంచి నీరు ప్రవహించడంతో గాంధారి మీదుగా కామారెడ్డి, బాన్సువాడకు రాకపోకలకు నిలిచిపోయాయి. గాంధారి, లింగంపేట మండలాల్లోని పలు గ్రామాలు, తండాలకు వెళ్లే వంతెనలపై నుంచి వరద ప్రవహిస్తుండడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. లింగంపేటలోని తహసీల్ కార్యాలయంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేశారు. లింగంపేట మండలం నాగారం వంతెనకు ఇరువైపులా రహదారి కోతకు గురైనట్లు గ్రామస్తులు తెలిపారు. ఎల్లారెడ్డి మున్సిపల్ పరిధిలోని గండిమాసానిపేట్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు శ్రావణ్‌కుమార్, బబ్లూ పరిస్థితిని సమీక్షించారు. ఎల్లారెడ్డి నుంచి కళ్యాణి వాగు మీదుగా రాకపోకలు కొనసాగించవద్దని ఎల్లారెడ్డి ఎస్సై మహేశ్ సూచించారు. ఎల్లారెడ్డి మండలం తిమ్మారెడ్డి గ్రామ శివారులో ఉన్న కళ్యాణి వాగు వద్ద పరిస్థితిని ఆయన సమీక్షించి, రాకపోకలను నిలిపివేసినట్లు ప్రకటించారు. బాన్సువాడ మండలంలోని కోనాపూర్, హన్మాజీపేట్, సంగోజీపేట్, కాద్లాపూర్ శివారులో సాగు చేస్తున్న మక్కజొన్న, సోయా, పత్తి, ఇబ్రహీంపేట్, రాంపూర్, దేశాయిపేట్, సోమేశ్వర్ తదితర గ్రామాల్లో వరి పంటలు నీట మునిగాయి.

నస్రుల్లాబాద్ మండలంలో అంకోల్ క్యాంపు వద్ద వరద ఉధృతి తగ్గడంతో రాకపోకలు మొదలయ్యాయి. బొమ్మందేవ్ పల్లి గ్రామ దాల్‌మల్ కుంట చెరువుకు గండి పడడంతో అధికారులు అప్రమత్తమై గండిని పూడ్చివేశారు. బొమ్మన్‌దేవ్ పల్లి దాల్‌మల్ కుంట చెరువును సీఈ శ్రీనివాస్ పరిశీలించారు. మూడు సంవత్సరాలుగా ప్రతి వానకాలంలో బుంగ పడుతుండడంతో అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. పాల్వంచ శివారులో ఉన్న వాగు నిండుగా ప్రవహిస్తున్నది. వాడి, ఫరీద్‌పేట గ్రామాల శివారులో ఉన్న లోట్టివాగు పొంగుతుండడంతో రాకపోకలు నిలిచిపోయాయి. మాచారెడ్డి మండలంలోని కాకులగుట్టతండా గ్రామ పంచాయతీ పరిధిలోని రెహమత్‌నగర్‌లో నివాసం ఉంటున్న 35 మంది గుడిసెల్లోకి భారీగా వరద నీరు చేరడంతో వెంటనే స్పందించిన తహసీల్దార్ శ్వేత, ఆర్ఐ మాలిక్ ఘన్‌పూర్ లోని ప్రాథమిక పాఠశాలకు తరలించారు. వారికి స్థానిక రేషన్ డీలర్ ఎడపల్లి శ్రీనివాస్ 25 కిలోల బియ్యం అందజేశారు. నిజామాబాద్ నుంచి కామారెడ్డికి వెళ్లే దారిలో ఓ హోటల్ కు సమీపంలో రోడ్డు పూర్తిగా కుంగిపోయింది. కామారెడ్డిలో ఓ గర్భిణిని మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందూప్రియ నీటిలో నుంచి బయటికి తీసుకువచ్చారు. రామారెడ్డి మండలంలో చెరువులు అలుగు పారడంతో కామారెడ్డికి రాకపోకలు నిలిచిపోయాయి. రామారెడ్డిలోని ఎస్సీ కాలనీలో ఉన్న ఇండ్లల్లోకి నీరు రావడంతో స్థానిక నాయకులు కుల సంఘ భవనంలో ఉంచారు. వీరికి టిఫిన్, మధ్యాహ్న భోజనం పెట్టారు. మద్నూర్ మండలంలోని గోజేగావ్ గ్రామం వద్ద ఉన్న వాగు ప్రవహిస్తున్నది. అధికారులు వాగును పరిశీలించారు. 08464293099, 9491036924, 9441570567 నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఎల్లారెడ్డి మండలంలోని రామ లింగం బావి సమీపంలో వర్షం కారణంగా రోడ్డు పైన చెట్టు కొమ్మలు విరిగి పడ్డాయి. అగ్నిమాపక సిబ్బంది వచ్చి వాటిని తొలగించారు. రాజంపేటతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో వాగులు పొంగి పొర్లుతున్నాయి. పలు చోట్ల రాకపోకలు నిలిచిపోయాయి. బీబీపేట్ మండలం జనగామ, మాందాపూర్ శివారులో ఉన్న ఎడ్ల కట్టవాగు వద్ద రోడ్డుపై నుంచి ఉధృతంగా ప్రవహిస్తుడడంతో రాకపోకలను నిలిపివేశారు. తాడ్వాయి, చిట్యాల రహదారిపై వరద నీరు జోరుగా ప్రవహిస్తున్నది. దేమే కన్‌కల్ గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. కాళోజీవాడి వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది. రామేశ్వర్‌పల్లి గ్రామానికి చెందిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లల్లోకి భారీగా వద నీరు చేరడంతో అందులో నివసిస్తున్న వారిని సురక్షత ప్రాంతాలకు ఎస్సై సాయికుమార్, పోలీసు సిబ్బంది తరలించారు.

నిండుగా ప్రవహిస్తున్న లింగంపేట పెద్దవాగు

నిండుగా ప్రవహిస్తున్న గాంధారి పెద్దవాగు

వర్షపాతం నమోదు వివరాలు..

కామారెడ్డి జిల్లాలో గాంధారి మండలం సర్వాపూర్‌లో 14.4సెం.మీ, గాంధారిలో 12.9సెం.మీ, కామారెడ్డి కలెక్టరేట్‌లో 12.8సెం.మీ, లింగంపేటలో 11.7సెం.మీ చొప్పున రికార్డు స్థాయిలో అతి భారీ వర్షాపాతం నమోదైంది. రామారెడ్డిలో 11.5సెం.మీ, తాడ్వాయిలో 11.4సెం.మీ, రాజంపేట మండలం ఆర్గొండలో 10.7సెం.మీ, భిక్కనూర్‌లో 9.3 సెం.మీ, దోమకొండలో 8.8సెం.మీ, కామారెడ్డి శివారు పాత రాజంపేటలో 8.6, మాచారెడ్డి మండలం లచ్చాపేట్, ఇసాయిపేట, బీబీపేట, సదాశివనగర్‌లో 8.4సెం.మీ, నిజాంసాగర్ మండలం హసన్‌పల్లెలో 7.2సెం.మీ, నాగిరెడ్డిపేటలో 6.6సెం.మీటర్ల చొప్పున వర్షం కురిసింది. కామారెడ్డి జిల్లాలో నాలుగు ప్రాంతాల్లో కుండపోత వాన కురిసింది. 11 మండలాల్లో అతి భారీ వానలు కురిశాయి.

కామారెడ్డిలో నీటిలో నుంచి గర్భిణిని తీసుకెళ్తున్న కామారెడ్డి మున్సిపల్ చైర్‌పర్సన్

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ఎల్లారెడ్డి రూరల్/మద్నూర్, సెప్టెంబర్ 1 : ఏకధాటిగా కురుస్తున్న వర్షాలకు ప్రమాదాలు సంభవించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతా రావు అన్నారు. వాగులు, కాలువలు, లోతట్టు ప్రాంతాల్లోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. చెరువులు, కాలువలకు గండి పడే అవకాశం ఉన్నందున ముందస్తు జాగ్రత్తలను తీసుకోవాలన్నారు. పూరిగుడిసెలు, పాతమిద్దెలు, మట్టితో కట్టిన ఇండ్లలో నివసించే ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. తడిసిన విద్యుత్ స్తంభాలు, స్టార్టర్లు, మోటర్లను ముట్టుకోవద్దన్నారు. ఇంట్లోని స్విచ్‌బోర్డులను తడిచేతులతో తాకరాదన్నారు. ఎలాంటి సమస్యలు వచ్చినా సంబంధిత అధికారులకు వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. సహాయక చర్యల కోసం హెల్ప్‌లైన్ నంబర్ 8886669323కు కాల్ చేయాలని తెలియజేశారు.

అత్యవసరమైతే తప్ప బయటికి రావొద్దు

కామారెడ్డి రూరల్, సెప్టెంబర్ 1 : ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఎస్పీ సింధూశర్మ అన్నారు. అత్యవసరమైతే డయల్ 100కు లేదా 8712686133 నంబర్లకు ఫోన్ చేసి పోలీసు వారి సేవలు పొందాలని సూచించారు. ప్రమాదంలో ఉన్నవారిని రక్షించడానికి 24 గంటలు అందుబటులో ఉండేలా సిబ్బందిని నియమించినట్లు చేసినట్లు చెప్పారు.

లింగంపేటలో కూలిన ఇల్లు

వర్షానికి కూలిన ఇంటి పైకప్పు

దేమె కన్‌కల్ గ్రామాల మధ్య వరద కారణంగా రాకపోకలు నిలువరించడానికి అడ్డంగా పెట్టిన ట్రాక్టర్

కామారెడ్డిలో పాత జాతీయ రహదారి వద్ద జోరుగా ప్రవహిస్తున్న వరద

కళ్యాణివాగు వద్ద పరిస్థితిని సమీక్షిస్తున్న ఎల్లారెడ్డి ఎస్సై మహేశ్

మాచారెడ్డి మండలం కాకులగుట్టతండా గ్రామపంచాయతీ పరిధిలోని రెహమత్‌నగర్‌లో సురక్షిత ప్రాంతానికి తరలించిన వారితో అధికారులు

రామారెడ్డి పునరావాసకేంద్రంలో ఉన్న వారికి భోజన వసతి కల్పించిన దృశ్యం

రాజంపేట పునరావాసం పొందుతున్న నిర్వాసితులు

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, **PESSU TIRUPATHI REDDY** R/o. H.No.4-10, Subiryal, Armoor, Nizamabad. Telangana now I have changed name/ Surname as **PEESU THIRUPATHI REDDY**

NTZ-340360

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించ కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఆరెపల్లి తండాలో ఘనంగా తీజ్

తీజ్ వేడుకలో పాల్గొన్న యువతులు

రాజంపేట్, సెప్టెంబర్ 1 : మండలంలోని ఆరెపల్లి తండాలో శనివారం తీజ్ ఉత్సవాలు నిర్వహించారు. తొమ్మిది రోజులపాటు తీజ్ ఉత్సవాలను జరుపుకొంటారు. వివాహం కాని యువతులు గోధుమలతోపాటు నవధాన్యాలను బుట్టలో వేసి నీరు పోసి తొమ్మిది రోజుల పాటు భక్తి శ్రద్ధలతో పూజలు చేసి చివరి రోజు బుట్టలను తలపై ఎత్తుకుని డప్పు చప్పుళ్లతో ఆడిపాడిన అనంతరం చెరువులో నిమజ్జనం చేశారు. కార్యక్రమంలో యువతులు, తండావాసులు పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని మహిళ మృతి

రామారెడ్డి, సెప్టెంబర్ 1 : సదాశివనగర్ మండలం అడ్లూర్ యెల్లారెడ్డి గ్రామానికి చెందిన మహిళ పొలం వద్ద ఆదివారం మృతి చెందిందని సదాశివనగర్ ఎస్సై రంజిత్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. నమ్మగారి బాలరాజవ్వ (70) మతిస్థిమితం లేకుండా తిరిగేదన్నారు. శనివారం సాయంత్రం తన ఇంటి నుంచి బయటికి వచ్చిందని, గ్రామంలోని పొలం పక్కన పడి మృతి చెందిందన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్సై తెలిపారు.

ఆర్థిక సహాయం అందజేత

మాచారెడ్డి, సెప్టెంబర్ 1 : మండలంలోని మైసమ్మ చెరువు తండా జీపీ పరిధిలోని తడ్కపల్లితండాకు చెందిన భూక్యా గేనీ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్నా షబ్బీర్ అలీ బాధిత కుటుంబానికి షబ్బీర్‌అలీ ఫౌండేషన్ ద్వారా రూ.5 వేలు అందజేసినట్లు నాయకులు తెలిపారు. బాధిత కుటుంబానికి అన్ని రకాలుగా అండగా ఉంటామని భరోసాను ఇచ్చారు. కార్యక్రమంలో కెలోత్ స్వామి, భూక్యా రాజు రాథోడ్, మహేశ్, సంతోష్ పాల్గొన్నారు.

ఆర్థిక సహాయం అందజేస్తున్న నాయకులు

డ్రైనేజీలను పరిశీలించిన అధికారులు

బాన్సువాడ, సెప్టెంబర్ 1 : బాన్సువాడలో కురుస్తున్న వర్షాలకు డ్రైనేజీలు, నీరు నిలిచిన ప్రాంతాలను మున్సిపల్, రెవెన్యూ అధికారులు ఆదివారం పరిశీలించి బారీకేడ్లను ఏర్పాటు చేయించారు. మూడు టీంలు అధికారులతో వార్డుల్లో పర్యటించి డ్రైనేజీల్లో పేరుకుపోయిన చెత్త, పూడికను తీసివేయించారు. పట్టణంలోని ప్రధాన రహదారి వెంట బారీకేడ్లను ఏర్పాటు చేయించారు. అత్యవసరమైతేనే ఇంటి నుంచి బయటికి రావాలని మున్సిపల్ చైర్మన్ గంగాధర్, కమిషనర్ శ్రీహరిబాబు, తహసీల్దార్ వరప్రసాద్ సూచించారు. వార్డు అధికారులు శ్రీనివాస్‌రెడ్డి, తుల శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్, కౌన్సిలర్ ఆమేర్ తదితరులు పాల్గొన్నారు.

రూ.825కే కొత్త కరెంట్ మీటర్

ఎల్లారెడ్డి రూరల్, సెప్టెంబర్ 1 : కరెంట్ మీటర్ లేని నిరుపేదలు ఎవరైనా ఉంటే 825 రూపాయలకే కొత్త కరెంట్ మీటర్‌ను విద్యుత్ శాఖ వారు ఇస్తున్నట్లు ఎల్లారెడ్డి ఏఈ సత్యనారాయణగౌడ్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. అర్హులందరికీ జీరో కరెంట్ బిల్ కోసం ప్రభుత్వం గృహజ్యోతి పథకంలో భాగంగా విద్యుత్ మీటర్‌ను అందజేస్తున్నట్లు తెలిపారు. ఆసక్తిఉన్న వారు సమీపంలోని విద్యుత్‌శాఖ కార్యాలయంలో సంప్రదించాలన్నారు. కొత్త మీటర్ కావాలని తెలిపితే వెంటనే వారికి విద్యుత్ సౌకర్యం కల్పిస్తారన్నారు.

నేటి ప్రజావాణి రద్దు

కామారెడ్డి రూరల్, సెప్టెంబర్ 1 : జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో ఈ సోమవారం నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విషయాన్ని గమనించి ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు రావొద్దని తెలిపారు.